తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరంజీవిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి

## వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:
దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి తెలుగు రాష్ట్ర ప్రజల హృదయాల్లో నేటికీ చిరంజీవిగానే ఉన్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా వెంకటగిరిలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ నక్క భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు కళ్యాణి, పూజారి లక్ష్మి, ధనియాల రాధా, వహీదా, మాడ జానకిరామయ్య, నారి శేఖర్, నాయకులు కోటేశ్వరరావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మధ్య భగవంతుని బ్రహ్మోత్సవాలు !

## 18 నుండి26 వరకు మాఢవీధుల్లో వాహనసేవలు
## తొలిరోజునే ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు



ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:
శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 18నుండి 26వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి ఖరారుచేసింది. ఈ ఏడాది వాహన సేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవల వీక్షణకు సౌకర్యాల కల్పనకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా ప్రణాళికలు రూపొందించారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 18వతేదీన ధ్వజారోహణంరోజునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం రాష్ట్రప్రభుత్వం తరపున వెంకన్నకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

# ఆదిత్య ఎల్ 1 ప్రయోగం సూపర్ సక్సెస్

✪ఈ ఏడాది వరుసగా ఏడు ప్రయోగాలు విజయవంతం ✪ శ్రీహరికోటలో అంబరాన్ని అంటిన సంబరాలు
✪వేల మంది వీక్షకుల రాక ✪మండే ఎండలో గొడుగులేసుకుని ప్రయోగం చూసిన వైనం






జనంతో నిండిపోయిన వీక్షకుల గ్యాలరీ, ఆదిత్య ఎల్ 1ను మోసుకుని వడివడిగా వెళ్తున్న పిఎస్ఎల్‌వి సి 57 రాకెట్, రాకెట్ వీక్షణలో జాతీయ జెండా రెపరెపలు, దూసుకెళ్తున్న రాకెట్

శ్రీహరికోట(తడ), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు సూర్యుడు పై పరిశోధన మొదలుపెట్టారు. ఇందులో తొలి దశ విజయవంతం అయ్యింది. శ్రీహరికోటలో రెండవ ప్రయోగవేధిక నుండి శనివారం ఉదయం 11.50 గంటలకు పిఎస్ఎల్‌వి సి 57 రాకెట్ ద్వారా 1475 కిలోలు బరువు ఉన్న ఆదిత్య ఎల్ 1 ప్రయోగించారు. ఇప్పటి వరకు వరుస విజయాలు సాధిస్తున్న పిఎస్ఎల్‌వి మరోసారి గురి తప్పకుండా అంతరిక్షంలోని భూమికి దగ్గరగా ఉన్న ప్రదేశం 235 కిలో మీటర్లు భూమికి ఎక్కువ దూరంలో వున్న ప్రదేశం 19530 కిలో మీటర్ల దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఆదిత్య ఎల్ 1ను విడిచిపెట్టింది. ఈ ప్రయోగంలో ఇస్రోమొదటి సారి ఒక సరికొత్త విన్యాసం చేసింది. రాకెట్ ఇక పై సూర్యుడి వైపు వెళ్ళడానికి అనుకూలమైన అంతరిక్ష కక్ష్యకు చేర్చడం కోసం రెండు మార్లు కట్ ఆఫ్, కట్ ఆన్‌లు జరిపారు. ఈ కారణంగా రాకెట్ ప్రయాణం ఏకంగా 63 నిమిషాలు 40 సెకెన్లు కొనసాగింది. అయినప్పటికీ ఈ ప్రయోగం ఏలాంటి ఒడుదుడుకులు లేకుండా విజయవంతమైంది.

**ఈ ఏడాది ఏడవ ప్రయోగం..**

శ్రీహరికోటలోని ఈ ఏడాది ఇప్పటికి ఏడు రాకెట్లు ప్రయోగించగా అవన్నీ విజయవంతం అయ్యాయి. ఇది షార్ చరిత్రలో ఒక రికార్డు. ఏకంగా మూడు పిఎస్ఎల్‌విలు ప్రయోగించి హ్యాట్రిక్ సాధించారు. అందులో ఆదిత్య ఎల్ 1 కూడా ఉంది. బాహుబలి రాకెట్‌గా పేరుతెచ్చుకున్న ఎల్‌విఎం 3 భారీ రాకెట్‌ను రెండు సార్లు ప్రయోగించారు. అందులో చంద్రయాన్ 3 కూడా ఉంది. జిఎస్ఎల్‌వి మార్క్ 2 ప్రయోగంతో పాటు ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌ను కూడా ఈ ఏడాదే ప్రయోగించారు. మొత్తం మీద ప్రస్తుతం ఇస్రో తయారు చేస్తున్న నాలుగు సిరీస్‌లలోని అన్ని తరహా రాకెట్లను ఈ ఏడాది ప్రయోగం చేసారు. దీనితో ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు షార్ శాస్త్రవేత్తల్లోనూ ఆనందం కలిగిస్తుంది. శనివారం వారు సంబరాలు చేసుకున్నారు.

**12 వేల మందికి పైగా..**

ఆదిత్య ఎల్ 1 ప్రయోగం వీక్షణ కోసం 12 వేల మందికి పైగా షార్‌కు చేరుకున్నారు. ఎర్రటి ఎండలో గొడుగులు, టోపీలు వేసుకుని అనేక మంది వీక్షకుల గ్యాలరీలో వేచి చూసారు. రాకెట్ ప్రయోగం సమయాన కేరింతలు కొట్టారు. బడి పిల్లలు ఎక్కువగా రాకెట్ ప్రయోగం వీక్షణకు తరలివచ్చారు. వారంతా ఇస్రోకి, భారతమాతకు జై కొట్టారు. వందేమాతరం నినాదమిచ్చారు. కనీసం 3 వేల వాహనాలు ఒకే సారి రావడంతో ట్రాఫిక్‌కు పలు చోట్ల ఇబ్బంది ఏర్పడింది. తిరిగి వెళ్లేటప్పుడు సూళ్ళూరుపేటలోని కొన్ని ఇరుకైన ప్రదేశాలలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# ఇక్కడ సూర్యదేవునికో వందనం అక్కడ జాబిల్లిపై వంద మీటర్ల ప్రయాణం



అంతరిక్షంలో రాకెట్ నుండి విడిపోయిన ఆదిత్య ఎల్ 1

శ్రీహరికోట(తడ), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
అంతరిక్ష పరిశోధనల్లో గ్రహాల మీద ఉప గ్రహాలు ప్రయోగిస్తున్న భారత శాస్త్రవేత్తలు శని వారం మధ్యాహ్నం రెండు అత్యంత ప్రతిష్టాత్మక గఘన విజయాలు అందుకున్నారు. సూర్య, చంద్రుల పై పరిశోధనలో భాగంగా కీలక ఘ ట్టాలు ఒకేసారి చోటు చేసుకున్నాయి. మొదటిది మన అంతరిక్ష పరిశోధనా యజ్ఞంలో గెలుపు గుర్రంలా పేరుతెచ్చుకున్న పోలార్ సాటిలైట్ లాంచ్ వైహికల్ సీరిస్‌లోని 59వ రాకెట్ అంత రిక్షానికి రివ్వున దూసుకెళ్లింది. సూర్యపరిశోధన కోసం శాస్త్రవేత్తలు తయారు చేసిన ఆదిత్య ఎల్ 1ను నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. దీనితో సూర్యదేవునికి ఇస్రో తొలి వందనం చేసింది. ఇక 15 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణమే ఆదిత్య ఎల్ 1 లక్ష్యం.

**జాబిల్లిపై వంద అడుగులు నడిచిన రోవర్..**

చంద్రునిపై పరిశోధనల కోసం మన ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3లోని కీలక పరికరం ప్రజ్ఞాన్ రోవర్ తన సత్తా చాటుకుంటుంది. శనివారం రోవర్ జాబిల్లి మీద వంద అడుగుల ప్రయాణం పూర్తి చేసింది. ఈ ఘనతను ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఇస్రో చైర్మన్ సోమనాథ్ శ్రీహరికోటలో మాట్లాడుతూ మన బుల్లి రోవర్ ఇప్పటికే వంద అడుగులు నడిచి పరిశోధన విజయవంతం చేస్తుందని సగౌరవంగా పేర్కొన్నారు. మరో మూడు రోజుల పాటు ఈ రోవర్ జాబిల్లి పై పరిశోధనలు చేసే అవకాశం ఉంది. ఈ విధంగా ఒకే రోజు ఇస్రో శాస్త్రవేత్తలు రెండు విజయాలు అందుకున్నారు.



జాబిల్లి మీద మన రోవర్ తిరిగిన ప్రాంతం

# సామాన్యుడిలా సౌకర్యాలపై ఆరా !

## దర్పం...ఆర్భాటం లేకుండా
## వైకుంఠమ్ 2లో ఛైర్మన్ భూమన తనిఖీలు



తిరుమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:
సామాన్యభక్తుడికే నా ప్రాధాన్యం అనే హామీని అక్షరాలా నిజంచేసేలా శనివారం రాత్రి వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనికి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రవేశించారు. ఎలాంటి దర్పం,ఆర్భాటం లేకుండా...ఎవరికీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా సామాన్యభక్తుడిలా వైకుంఠమ్ 2 క్యూ కాంప్లెక్స్‌లో మెటల్‌డిటెక్టర్‌తో తనిఖీ చేయించుకుని మెల్లగా కంపార్టుమెంట్ల వైపు అడుగులు వేశారు. తానూ ఓ సామాన్యభక్తుడేనని భావిస్తూ సౌకర్యాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. భక్తులకు అన్న ప్రసాదాలు సక్రమంగా అందడంలేదనే ఫిర్యాదులపై ఛైర్మన్ తనిఖీలతో అదికారులు, సిబ్బంది ఒకింత ఆశ్చర్యచకితులవడం విశేషం.

# ముఖ్యమంత్రి జగన్‌తో కలిసి వైయస్సార్‌కు నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి



తిరుపతిరూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి 14 వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డితో కలిసి నివాళ్ళు అర్పించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్‌ను ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా తీసుకొచ్చిన పుష్పాలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి ఘాట్‌ను అందంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ ఘాట్‌కు చేరుకుని నివాళ్ళు అర్పించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు జరిపి వైయస్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశీస్సులు ఆ కుటుంబంపై ఉండాలని దీవెనలు అందించారు.

# నేడు ఆడిటోరియం ప్రారంభం

## కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
తిరుపతి నగరంలోని స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన ఆడిటోరియంను సెప్టెంబర్ 3 ఆదివారం ప్రారంభిస్తు న్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్, స్మార్ట్ సిటీ ఎండి హరిత తెలిపారు. తుడా కార్యలయం వెనుక నిర్మించిన ఆడిటోరియంను కమిషనర్ హరిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 40 కోట్ల రూపాయలతో 600 మంది సిటింగ్ కెపాసిటీతో కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా ఆడిటోరియం నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్, ఆర్ట్ స్టూడియో, డిజైన్ స్టూడియోలను నిర్మిస్తున్నామని తెలి పారు. ఇప్పటి వరకు ఆడిటోరియం, ఆర్ట్ స్టూడియో పనులు పూర్తి అయ్యాయని తెలిపాఉ. ఆడిటోరియం అందుబాటులోకి రావడంతో సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. ఆమెతో పాటు మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఈ దేవిక ఉన్నారు.

# పార్కింగ్ స్థలాలు, సన్నిధివీధిల్లో సిసి కెమెరాలు

## దళారుల ఆట కట్టించుటకు చర్యలు ఇఓ



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల ఆట కట్టించుటకు చర్యలు తీసుకకుంటున్నట్లు ఇఓ కె వి సాగర్‌బాబు తెలిపారు. శనివారం ఆయన ఆలయంలో వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దళారుల బెడద వలలో పడకుండా చర్యలు తీసుకున్నారు.క్యూలైన్లలో భక్తులను ఆయన వ్యక్తిగతంగా విచారించారు.ఇటీవల కాలంలో ఆలయ పరిసరాల్లో దళారుల దందా జరుగుతుందని,భక్తులను నిలువు దోపిడి జరుగుతుందనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో పాలకుల సూచన మేరకు సన్నిధివీధి, పార్కింగ్ స్థలాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుకు సూచించారు.ఈ నేపథ్యంలో శనివారం సిసి కెమెరాలు ఏర్పాటు చేసారు. భక్తుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఆలయంలో భక్తులకు భద్రతతో పాటు సుదర్శనం, సత్వర దర్శనం కోసం అనిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక అభివృద్ధి పథంలో పలు పనులు చేపట్టామన్నారు.లోబావికి వెళ్ళు దారిలో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు.అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కమిషనర్‌కార్యాలయానికి పంపామని వివరించారు.ఆలయ నిర్వహణలో ఉన్న సిబ్బందితోనే నిర్వహిస్తూ ఆలయ ఆదాయాలు పెంచుకకుంటున్నామని వివరించారు.మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి ద్రోణ కంపెనీతో చర్చిస్తున్నామని తెలిపారు.సన్నిధి వీధిలో 50అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టామని,అక్కడ కొత్తగా డ్రైన్ నిర్మించామన్నారు.

# పండుక్కి పప్పన్నం లేనట్లే ..!

## కార్డుదారులకు సరఫరా కాని కందిపప్పు

కోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త
తిరుపతి జిల్లాలో గత మూడు నెలల నుంచి ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు కందిపప్పు ఇవ్వని పరిస్దితి.దీంతో పేదింట్లో కందిపప్పు ఉడకడం కష్టమైంది. కేషన్ కార్డు పై కిలో కందిపప్పు రూ 67 కు ఇచ్చే వారు. మార్కెట్‌లో కిలో కందిపప్పు ధర రూ 160 నుంచి రూ 185 వరకు పలుకుతుంది. ఈ ధరకు కొనుగోలు చేయలేని నిరుపేద, మద్య తరగతి వారు సైతం ప్రబుత్వం ఇచ్చి పుప్ప కోసం ఎదురుచూస్తున్నారు. ఈనెలలోనైనా ఇస్తారని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. జిల్లాలో నాలుగు లక్షాల యాబై వేలకు పైబడి కార్డులు ఉన్నాయిని అధికార వర్గాల చెబుతున్నాయి..ఈ నెల 6న కృష్ణాష్టమి, 18న వినాయక చవితి పండగ ఉన్నందన కార్డుదారులంతా ఆశించారు. గ్రామాల్లోకి ఎండియా వాహనాల్లో బియ్యం ఇచ్చేందుకు వచ్చిన సిబ్బందిని కందిప్పు ఎప్పుడిస్తారని ప్రశ్నిస్తున్నారు. బియ్యం, అర కిలో పంచాదార మాత్రమే వచ్చాయని చెబుతుంటే సిబ్బందితో కార్డుదారులు వాదనలకు దిగుతున్న పరిస్దితి నెలకొంది.



**ఆకాశానికి కూరగాయల ధరలు**

వర్షాబావ పరిస్దితుల నపథ్యంలో మార్కెట్‌లో కూరగాయాల ధరలు ఆకాశానికి ఎగబాకుతున్నాయి. ఏదైనా కూరగాయ ధర కిలో రూ 40 పైగా నే ఉంటుంది. సరైన ఉపాధి లేక జీవనం గడవడం కష్టమైన రోజు వారీ కూలీలు రైతు కూలీలు కడుపునిండా తినలేక పోతున్నారు. నలగురు సభ్యులున్న కుటుంభానికి రోజుకు కిలో కూరగాయాలు అసవసరం. ఈ నేపథ్యంలో వాటిని కొనుగోలు చేయలేక పచ్చడితో అరకొరగా ఆకలి తీర్చుకుంటున్నారు.ప్రభుత్వం నుంచి కలో కంది పప్పు ఇస్తే నెలలో నాలుగు,ఐదు రోజులు పప్పు చారుతో అన్నం తిని కడుపు నింపుకుంటామని పేద ప్రజలు చెబుతున్నారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు

## కన్నుల మిరుమిట్లుగొల్పె అలంకరణలు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 20వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:**

కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి



షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు. ఇక్కడ 59అభిషేకాలను భక్తులు జరిపించుకోగా రాహుకేతుదోష నివారణ పూజలను సుమారు 3500 లు జరిపించుకున్నారు. ఇక అభిషేకాలు 68 జరగగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 27 జరిగాయి. భక్తుల రాక పరిమితంగా ఉంది.

## పాతపల్లూరులోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

పుత్తూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :



పుత్తూరు మునిసిపాలిటీ ఒకటో వార్డు పరిధిలోని కొత్త తిమ్మాపురం గ్రామ ప్రజలకు పాత పల్లూరు ప్రాథమిక పాఠశాలలోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు సిహెచ్.షణ్ముగరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం స్థానిక తహశీల్దారు పరమేశ్వరస్వామికి వినతిపత్రం ఇచ్చారు. కొత్త తిమ్మాపురంలో 528 మంది ఓటర్లు తిమ్మాపురం గ్రామంలోని 40వ నెంబరు పోలింగ్ బూత్‌లో ఓట్లు వేయడానికి జాతీయ రహదారి మీదుగా సుమారు 2.7 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. గ్రామానికి పోలింగ్ బూత్ దూరంగా వుండడం వల్ల వయో వృద్ధులు, మహిళలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. అందువల్ల కొత్త తిమ్మాపురం గ్రామానికి దగ్గరగా 150 మీటర్ల దూరంలో వున్న పాత పల్లూరు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన ఒక భవనంలోని 39వ నెంబరు పోలింగ్ బూత్ వుందని తెలిపారు. రెండు కిలోమీటర్ల పరిధిలోనే పోలింగ్ కేంద్రం వుండాలనే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పాత పల్లూరులోని పాఠశాలకు చెందిన మరొక భవనంలో తమకు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఏలుమలై రెడ్డి, బిసి సెల్ ఉపాధ్యక్షుడు సంతోష్, గ్రామస్తులు చిరంజీవి, మదన్, మురుగన్, నారాయణ, వెంకటముని, రాజేంద్రన్, రాజా, కుప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల గుండెచప్పుడు డాక్టర్ వైఎస్ఆర్

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



నిరుపేదల గుండెచప్పుడు దివంగత నేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఆప్కో డైరెక్టర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మిద్దెలహరి అన్నారు. శనివారం మిద్దెలహరి యువసేన కార్యాలయంలో 14వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ నిలువెత్తు చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల అర్పించారు. ఈసందర్భంగా మిద్దెలహరి మాట్లాడుతూ ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన ఘనత కీ.శే. రాజశేఖర్‌రెడ్డిదే అన్నారు. ఆయన మరణానంతరం ఆయన కుమారుడు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూ దానికి తోడు నవరత్నాలు వంటి సంక్షేమపథకాలను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో మిద్దెల హరి యువసేన నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో వైఎస్ఆర్‌కు నివాళులు

తొట్టంబేడు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



తంగేళ్ళపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి కీ.శే డాక్టర్ వైఎస్ఆర్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా సంఘ కార్యాలయం లో సంఘ ఛైర్మన్ పి.మణిబాబునాయుడు వైఎస ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు భక్తవత్సలం, ప్రభాకర్ మరియు సిఈఓ పి.చిరంజీవిరెడ్డి, సిబ్బంది శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల్లో వైయస్ఆర్ వర్ధంతి

ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్),సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని శనివారం వైయస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడులా పరిపాలిస్తూ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారన్నారు.మండల వైకాపా ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా రష్ అధినేత ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా వచ్చారు.ఏర్పేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యదైవంగా డాక్టర్ వైస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలించారన్నారు. ఆయన తనయుడు నేడు తిరుగులేని నాయకుడుగా ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్నారన్నారు. .ఈ కార్యక్రమాల్లో జడ్‌పిటిసి తిరుమలయ్య, ఎంపిపి శ్రీనివాసులు, నల్లపాళం శివయ్య, జనార్ధన్‌యాదవ్,బత్తిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

-రక్తదానం చేసిన అభిమానులు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



జనసేన పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నియోజకర్గంలో ఇన్‌ఛార్జి వినుత కోట ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలతో కలసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈసంద ర్భంగా ఉదయం పట్టణంలో భవననిర్మాణ కార్మికులకు అన్నదానం, అనంతరం రోటరీక్లబ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం తొట్టంబేడు మండలం పొయ్య ఎస్‌సి కాలనీని సందర్శించి మహిళలకు చీరలను పంపిణీచేశారు. ఏర్పేడు మండలంలో భారీ కేక్‌కట్‌చేసి బిసి హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీచేయడం జరిగింది. అంతేకాకుండా రేణిగుంటలోని అక్షయక్షేత్రంలో దివ్యాంగులతో కలసి కేక్‌కట్‌చేసి వారికి వీల్‌ఛైర్స్ మరియు వాకర్స్ వితరణగా అందించారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు దండిరాఘవయ్య, జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఐటీ కోఆర్డీనేటర్ శివకుమార్; నాయకులు గణేష్, చిరంజీవి, చంద్ర, సురేంద్ర, నితీష్‌కుమార్, బాలాజీ, వెంకటరమణ, భాగ్యలక్ష్మి, చంద్ర, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## పద్మాలయ చెరువును సర్వేచేసిన తహశీల్దార్

-ఆక్రమణలకు అడ్డుకట్ట-చెరువు పూర్తిస్థాయిలో సర్వే

-సుధీర్‌రెడ్డి మార్కు పాలన

తొట్టంబేడు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటుదూరంలో ఉన్న పద్మాలయ చెరువు ఆక్రమణలకు గురవుతోంది. తొట్టంబేడు మండలం ఆక్రమణదారులకు, రియల్ వ్యాపారులకు వరంగా మారింది. ఈనేపధ్యంలో ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపించినా వేసే పాగా అడిగేదెవరు? అంటూ రాత్రివేళల్లో జెసిబిలు పెట్టి చదును చేసి రాత్రికి రాత్రే ఎంచక్కా సిమెంటు రాయితో కట్టడాలు కట్టేస్తున్నారు. అంతేకాకుండా చెరువులను సైతం కబ్జాచేసేస్తున్నారు. తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పద్మాలయచెరువుకు కొందరు కబ్జారాయుళ్ళు కన్నుపడింది. శ్రీకాళహస్తి-చెన్నై ప్రధాన రహదారి పక్కనే తొట్టంబేడు పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 12లో 20.77 ఎకరాలు విస్తీర్ణంలో పద్మాలయ చెరువు ఉంది. ఇటీవల విలీన ప్రక్రియలో భాగంగా ఈచెరువు పురపాలక సంఘంలో భాగమైందనుకోవచ్చును. దీన్ని బట్టి ఈభూమి విలువ ఎలా చెప్పవచ్చు. ఈ చెరువు పక్కనే డంపింగ్ యార్డు స్థలంలో శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నిర్మిస్తామని స్థానిక శాసనసభ్యులు బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. ఇక్కడ ఆర్డీవో కార్యాలయం నిర్మిస్తే భూములు విలువ మరింత పెరిగిపోతుంది. ఇంతటి విలువైన పద్మాలయ చెరువు భూమిని అక్రమార్కులు యధేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. ఇప్పటికే కొందరు పద్మాలయ చెరువును ఆక్రమించి ప్రహరీకూడా నిర్మించారు. 20.77ఎకరాలు ఉండాల్సిన చెరువు ప్రస్తుతం 10 ఎకరాలు మాత్రమే ఉంది. ఆక్రమణలకు అడ్డుకోవడానికి యత్నించే అధికారులపై రాజకీయ ఒత్తిళ్ళు పరిపాటిగా మారింది. అక్రమణలను అడ్డుకునే తహశీల్దార్ సుధీర్‌రెడ్డి మండలంలో తన మార్కు పాలన సాగిస్తున్నారు. ఎక్కడ అక్రమణలు జరిగినా తన దృష్టికి వస్తే వెంటనే స్పందిస్తున్నారు. శనివారం తహశీల్దార్ యర్రంరెడ్డి సుధీర్‌రెడ్డి, సర్వేయర్ మోహనకృష్ణ, సచివాలయ సర్వేయర్ రాఘవ, విఆర్‌ఓలతో కలసి చెరువును పూర్తిస్థాయిలో సర్వేచేశారు. ఆక్రమణలకు అడ్డుకట్ట వేస్తామని తహశీల్దార్ తెలిపారు. చెరువులు, ప్రభుత్వ భూముల్లో ఎవరైనా ఆక్రమణలకు చొరబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలుతీసుకుంటామన్నారు.

## యువ కళాకారులకు సాంస్కృతిక పోటీలు

తిరుపతి (క్రీడ), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వివేకానంద స్వామి జయంతి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే జాతీయ యువజనోత్సవం, రాష్ట్ర స్థాయిలో యువజనోత్సవములలో పాల్గొనేందుకు అర్హత పొందుటకు యువజన సర్వీసుల శాఖ, సెట్విన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే యువజనోత్సవంలో భాగంగా జిల్లా స్థాయిలో యువ కళాకారులకు సెప్టెంబరులో సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని సెట్విన్ సిఈఓ మురళీకృష్ణ తెలిపారు. ఈ పోటీలలో మొదటి స్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జనవరిలో జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనుటకు అర్హులన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా వివిధ సాంస్కృతిక పోటీలు 15 నుండి 29 సంవత్సరాలు వయస్సు కలిగిన యువతీ యువకులకు జాన పద నృత్యాలు, జానపద గీతాలు, జీవన నైపుణ్య విభాగం పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత మూడు సంవత్సరంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుపొందిన వారు ఈ పోటీలలో పాల్గొనుటకు అనర్హులు అన్నారు. మరెన్ని వివరాలకు 0877 - 2286921, 9440573537, 7036428762 నెంబర్లకు కార్యాలయం పని వేళలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మానవత్వం పరిమళించిన వేళ

రేణిగుంట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:

మానవత్వం చాటుకోవడానికి పదవులు, అధికారాలు అవసరం లేదని రూపించింది రేణిగుంట మండలం తారకరామానగర్‌కు చెందిన లోకేశ్వరి, వలంటీరు సిరాజ్ తండ్రి మరణం లోకేశ్వరిని కలిసివేసింది. ఆ కుటుంబాన్ని ఉడతా భక్తిగా ఆదుకోవాలని సంకల్పంతో సిరాజ్ తల్లికి 5 వేలు నగదు సహాయం చేసి మానవత్వాన్ని చాటుకుంది. పలువురు మానవత్వంతో కూడిన ఆమె దాతృత్వాన్ని అభినందిస్తున్నారు.

## ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న చిరస్మరణీయుడు వైఎస్ఆర్

-ఎన్నారై ఆంధ్రప్రదేశ్ సలహాదారు జ్ఞానేంద్రారెడ్డి

తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న చిరస్మరణీయుడు స్వర్గీయ డా॥వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని ఎన్ఆర్ఐ ఆంధ్రప్రదేశ్ సలహాదారు మాజీ ఎంపి జ్ఞానేంద్రారెడ్డి అన్నారు.శనివారం వైఎస్ఆర్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్ ప్రజా ప్రస్థానం సేవా ట్రస్ట్ చైర్మన్ డా॥పిసి.రాయులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిటిడి మాజీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్,ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్‌లు విచ్చేశారు.ఈ సందర్భంగా డా॥వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారి చేతుల మీదుగా 500 పేదలకు వస్త్రదానం,అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి,బండి మధుసూధన్‌రెడ్డి,ఉదయగిరి కృష్ణమూర్తి,సుబ్రహ్మణ్యంరెడ్డి,ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబాన్ని గెలిపించలేకపోతే జీవితం వృధా

సైకాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు

పుత్తూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :



కుటుంబాన్ని, తల్లితండ్రులను గెలిపించలేకపోతే మన జీవితం వృధా అని ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. సమాజంలో గెలవడానికి ముందు ప్రాథమిక సమాజంగా భావించి కుటుంబంలో విజయం సాధించాలని తెలిపారు. అందువల్లే పూర్వం నుంచి ఇంట గెలిచి, రచ్చ గెలవడమనే నానుడి వాడుకలో వుందని వివరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జూనియర్, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో (ఎస్ఐపి) భాగంగా శనివారం వ్యక్తిత్వ వికాస తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపుడు చేసుకున్న అలవాట్లు చిరకాలం వుంటాయని, అందువల్ల విద్యార్థి దశలోనే మంచి అలవాట్లు చేసుకోవాలని సూచించారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ దేశ నాయకులు గొప్ప వ్యక్తిత్వం వల్లే ప్రకాశించారని, రామాయణ, భారతాల్లో గొప్ప వ్యక్తిత్వ సందేశాలు వున్నాయని తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త టి.నరసింహులు, ఆలుమ్నీ కార్యదర్శి ఎం.రోశయ్య, సభ్యులు డాక్టర్ శంకర్‌రెడ్డి, దూరదర్శన్‌పూర్వ అధికారి ఎన్.నారాయణ, విశ్రాంత ఎంఇఒ రవి, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కోటేశ్వరయ్య, వీరయ్య పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్‌లో సెల్ ఫోన్ వాడకం పూర్తిగా నిలిపి వేయాలి

-డ్రైవర్లకు డిపిటిఓ చెంగల్‌రెడ్డి సూచన

తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ వాడకం పూర్తిగా నిలిపి వేయాలని ఏపిఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి(డిపిటిఓ) తిమ్మాడి చెంగ ల్‌రెడ్డి డ్రైవర్లకు సూచించారు.శనివారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 15 డిపోలకు చెందిన డ్రైవర్లకు ప్రమాద రహిత డ్రైవింగ్ పద్ధతులపై రోడ్డు భద్రత,ఇంధన పొదుపు కన్సల్టెంట్ మహమ్మద్ హనీఫ్(రిటైర్డ్ ఆర్టీసీ టిఐ-3) అధ్యక్షతన శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిపిటిఓ చెంగల్‌రెడ్డి డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడు తూ ప్రయాణీకులు బస్సు ఎక్కేటప్పుడు అలాగే దిగేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, అవసరమైతే కండక్టర్ సహాయం తీసుకోవాలన్నారు.రాత్రి పూట విధులు నిర్వహించే డ్రైవర్లు పాటించవలసిన ఆహారపు నియమాలు,విశ్రాంతి సమయం,తదితర వాటిపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లు జీరో యాక్సిడెంట్ రేటు,అలాగే కెఎంపిఎల్ సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు.శిక్షణ కార్యక్రమంలో పీలేరు డిపో మేనేజర్ బి.కుమార్,15 డిపోలకు చెందిన మెకానికల్ సూపర్‌వైజర్లు,డ్రైవర్లు పాల్గొన్నారు.

## మహానేతను మరువలేము..ఆశయ సాధన విడువబోము..!

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సేవలను ఎన్నటికీ మరువలేమని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడి అన్నారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద శనివారం వైఎస్ఆర్ 14వ వర్ధంతి వేడుకలు ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, వైసిపి చంద్రగిరి డివిజన్ కన్వీనర్ కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. అదేవిధంగా కొటాల పంచాయతీలో వైసిపి నాయకుడు విరూపాక్షి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేదలకు అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, వైసిపి నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ముద్దికుప్పం రామమూర్తి, మల్లం దీపిక రెడ్డి, మల్లం చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, మస్తాన్, కొత్తపాటి కోటిరెడ్డి, పసల నాగరాజ, సిద్ధిఖ్ భాషా, బండారు హేమచంద్రారెడ్డి, కొటాల సర్పంచ్ గంగులమ్మ మునికృష్ణ,ఎంపిటిసిమధుమురళినాయుడు,పర్వతరెడ్డి,నాగరాజు,ధర్మారెడ్డి,హేమంత్, పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబాలకు చెవిరెడ్డి పెళ్ళి కానుక

చంద్రగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



పేదింటి కుటుంబాలకు ఎంఎల్‌ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్ళి కానుకలు పంపినట్లు ఎంపిటిసి వైసిపి చంద్రగిరి డివిజన్ కన్వీనర్ కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. స్థానిక పాతపేట, వి.కె.కాలనీకి చెందిన జి.పవన్‌కళ్యాణ్‌కు పాతపేట, బాలాజీ నగర్‌కు చెందిన పి.చందుప్రియకు వివాహం జరిపించ పెద్దలు నిర్ణయించారు. ఈ సందర్భంగా వారికి ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి కలసి ఎంఎల్‌ఏ పెళ్ళికానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవారు సభ్యులురేఖహరి,నాయకులుశివయ్య,రఫీ, సోనూ, మోనిక, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆశయ సాధనకు పనిచేద్దాం..!

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం పనిచేద్దామని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. శనివారం వైఎస్ఆర్ 14వ వర్ధంతి వేడుకలు నెన్నూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏ.వి.బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, నాయకులు సిద్దమునిరెడ్డి, గిరిదర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తు న్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. శనివారం పూనేపల్లి, బీరమా కులకండ్రిగ, నెమళ్ళగుంట పల్లిలో గడపగడపకు హర్షిత్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెమళ్ళగుంట పల్లిలో పంచాయతీ కన్వీనర్ సిరిపిరెడ్డి గారి సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళలర్పించారు. అనంతరం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను గడపగడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, నాయకులు సిరిపిరెడ్డి గారి దేవరాజులు రెడ్డి. చిట్టిబాబు, భాస్కర్ రెడ్డి, గణపతి నాయుడు, యశ్వంత్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూర్లులో ఘనంగా పవన్ పుట్టినరోజు వేడుకలు

తిరుచానూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్క రించుకుని శనివారం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పై ఓవర్ వద్ద తిరుపతి రూరల్ మండలం జనసేన అధ్యక్షులు వెంకీ రాయల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నిరుపేద భవన నిర్మాణ కార్మికులకు 200 మందికి, ఉదయం టిఫిన్ ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ సందర్భంగా వెంకీ రాయల్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ చాలా పటిష్టంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఉపాధ్యక్షులు పార్థ, తిరుపతి రూరల్ ఉపాధ్యక్షులు

# తిరుపతి డివిజన్

## వైయస్ఆర్ ఆశయ సాధన కోసమే పనిచేస్తాం

నింద్ర, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో యంపిపి దీపాజలంధర్‌రాజు, కొప్పేడు గ్రామం లో యంపిటిసి రెడ్డివారి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ వర్ధంతిని పురష్కరించుకొని వైయస్ఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈసందర్భంగా కొప్పేడు,నింద్రలో పేద ప్రజలకు అన్నదానం చేసి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెడ్డివారి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు,బ్రెడ్‌లు పంపిణి చేసారు. ఈకార్యక్ర మంలో మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి,జిల్లా మహిళా కార్యదర్శి మేరీ,మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, యంపిటిసి విజేష్,కో ఆప్షన్ మెంబరు అనిల్,నాయకులు మల్లిఖార్జున్‌నాయుడు, బాలక్రిష్ణ మరాజు,శివయ్య,సుబ్రమణ్యంరాజు,వీరయ్యనాయుడు,మహేష్,నామదేవరెడ్డి,ధశరథనాయుడు,గోపి,జయ చంద్రారెడ్డి,సూర్య,రామచంద్రారెడ్డి,తోయజాక్షిరెడ్డి,సంపత్,రాము,చార్లీ,తదితరులు పాల్గొన్నారు

## ప్రసన్న వెంకటేశ్వరస్వామి సేవలో భానుప్రకాష్

వడమాలపేట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:



మండలంలోని అప్పలాయగుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ శనివారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భాను ప్రకాష్‌కు వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతలు ఏర్పాటు చేసిన ఉచిత భోజనంను భక్తులతో కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయనాయుడు, రఘు, సుబ్బరామయ్య, వివేకానంద, నవీన్, హేమావతి, పెద్దబ్బరాజు, ఉమాపతిరావు, వినోద్, గిరి, శ్రీనివాసులునాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ విగ్రహానికి ఘన నివాళి

పుత్తూరురూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:



దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి వైసీపీ కుటుంబ సభ్యులతో నివాళులర్పించారు. పుత్తూరు సమీపంలోని పున్నమి సర్కిల్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపాలిటీ వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కరియమాణిక్యస్వామి ఆలయంలో అన్నదానం

నగరి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:



నగరి మున్సిపల్ పరిధిలో టీటీడీ అనుబంధ ఆలయమైన కరియమా ణిక్యస్వామి ఆలయంలో, ఓంశక్తి ఆలయ భక్త బృందం వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రారంభించిన ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం ఓంశక్తి ఆలయ భక్త బృందం వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికా రులు వెంకటరమణ, గుణశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు, డా. ఆర్.వి.మంజుల, సలహా సభ్యులు, ఓంశక్తి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనాథ వీధి బాలల సంరక్షణ కేంద్రంలో అన్నదానం

తిరుపతిరూరల్, సెప్టెంబర్02 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ప్రగతి రథసారధి, మహానేత డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని రణధీరపురం, సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో అనాథ వీధి బాలల సంరక్షణ కేంద్రంలో అన్నదానం చేసారు. మహానేత హయంలో రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని వైకాపా నేతలు వసంత అశోక్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఋణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలు ప్రజలకు ఎంతో మేలును చేకూర్చాయని తెలిపారు. అ కార్యక్రమంలో వైకాపా నాయకులు అమరనాధరెడ్డి, మురుగేష్, భాస్కర్‌రెడ్డి, సతీష్,, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూమన సుగణరెడ్డికి ఘన సన్మానం

తిరుపతి టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులుగా నియామకమైన భూమన సుగుణ రెడ్డిని ఎస్వీయూ హెల్త్ సెంటర్ గందోడి పవన్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి దుశాలువతో ఘనంగా సన్మానించారు. తిరుపతి ఎస్వీయూ విశ్వవిద్యాలయానికి 9 మంది సభ్యులతో నూతన పాలక మండలిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. మహిళా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సోదరి భూమన సుగుణ రెడ్డికి విద్యారంగ ప్రముఖుల కోటాలో అవకాశం లభించింది. పవన్‌తో పాటు గౌరీ, ఫణికుమార్ తదితరులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు.

## ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్గాన్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా డా. ఆర్వి కుమార్

తిరుపతి టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వి కుమార్ కేరళ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రతిష్టాత్మక ఆర్గాన్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఇన్నిట్యూట్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు కేరళ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈ నెల 1వ తేది ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ ఆర్వి కుమార్ ప్రముఖ సిటి సర్జన్‌గా అందించిన విశిష్ట వైద్య సేవలు, అపూర్వ అనుభవాలను పరిగణలోనికి పై సంస్థకు అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్వి కుమార్‌కి స్విమ్స్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ వైద్యులు, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## స్విమ్స్ యూనివర్శిటి వైరాలజీ విభాగంలో

అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

తిరుపతి టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ వైరాలజీ విభాగంలో తాత్కలిక అసిస్టెంట్ రీసెర్చ్ ఆఫీసర్ పోస్టు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని స్విమ్స్ రిజిస్ట్రార్ డా. అపర్ణ, ఆర్ జల్ల తెలిపారు. అర్హత కలిగిన దరకాస్తుదారులు పూర్తి చేసిన అవసరమైన అన్ని పత్రాలతో డైరెక్ట్‌గా కానీ, లేదా స్పీడ్ పోస్టు ద్వారా హర్డ్ కాపీని ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేట్, రిజనల్ కోఆర్డినేటర్, ఐఎస్‌సిపి, ఎస్‌సిడిసి డిపార్ట్‌మెంట్ ఆఫ్ క్లినికల్ వైరాలజి విభాగం, స్విమ్స్ యూనివర్శిటీ నందు సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులందరికి ఇ మెయిల్ ద్వారా ఇంటర్వ్యూ వివరాలు తెలియజేయబడతాయని సంబంధిత కాంటాక్ట్ పోస్టు నియమాకం మొదటలో ఆరు మంది 12 నెలల వరకు వుంటుందని దీనిని అవసరాన్ని బట్టి మరింత పొడిగించబడుతుందన్నారు. ఈ నెల 15వ తేది లోపు దరఖాస్తుల సమర్పణకు ఆఖరి తేది అని, అర్హత కలిగిన దరఖాస్తుదారులు ఈ నెల 23వ తేది జాబిత ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ నెల 30న ఇంటర్వ్యూ ఉంటుందని వారు తెలిపారు.

## మహానేతకు గాంధీపురంలో ఘన నివాళి

-చిరస్మరణీయుడు వైయస్సార్: మాస్ అధ్యక్షుడు జ్ఞానశేఖర్‌రెడ్డి

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని మహర్షి అభ్యుదయ సేవా సంస్థ (మాస్) అధ్యక్షుడు కంసాని జ్ఞానశేఖర్‌రెడ్డి అన్నారు. వైయస్సార్ 14 వర్ధంతిని పురస్కరించుకుని శనివారం గాంధీపురం గ్రామ సచివాలయం వద్ద నున్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివా ళ్ళు అర్పించారు. నేటి పాలకులు వైయస్సా ర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ఆర్

రేణిగుంట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:

పేద ప్రజల గుండెచప్పుడు వైఎస్ఆర్ అని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ హరి ప్రసాద్‌రెడ్డి,రేణిగుంట సర్పంచ్ నాగేషం సంయుక్తంగా అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి రేణిగుంట బస్టాండ్ సర్కిల్ వద్ద శనివారం వైసీపీ శ్రేణులు నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించి అన్నదానంచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, రేణిగుంట పట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రభాకర్, గాజులమండ్యం సర్పంచ్ డాక్టర్ గంగారి రమేష్, గురవరాజుపల్లె వైసీపీ నాయకులు రహీం, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మండల వైసీపీ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, కో-ఆప్షన్ మెంబరు సుభాన్ రాజా, మైనారిటీ నేతలు షబ్బీర్ అహ్మద్, సైకిల్ షాప్ అలీ, ఇరానీ ఖాదర్, మస్తాన్, జాన్ బాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 నుండి విద్య వైజ్ఞానిక తరగతులు

**-పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల పిలుపు**



తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: ఈనెల 8,9,10 తేదీలలో తిరుపతిలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఇ.భూషణం,కె.భాస్కర్‌లు విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ మేరకు స్థానిక ప్రెస్‌క్లబ్ నందు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ఆదిశేషు ఆధ్వర్యంలో కార్యక్రమంకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ 8వ తేదీ దివంగత ఉస్మానియా విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి స్వగ్రామం రొంపిచెర్ల మండలం,చల్లావారిపల్లి నుండి ఎస్వీ యూనివర్సిటీ వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు.ఈ బైక్ ర్యాలీ ప్రారంభానికి జార్జిరెడ్డి మిత్రుడు, ఐఎఫ్‌టియు జాతీయ నాయకుడు బూర్గుల ప్రదీప్,జార్జిరెడ్డి సినిమా హీరో సందీప్ మాధవ్,డైరెక్టర్ జీవన్‌రెడ్డిలు హాజరవుతారన్నారు.అనంతరం విద్యారంగ సమస్యలపై సదస్సును ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నీరుగారిపోయిందని,నాడు-నేడు పేర్లతో అద్దాల మేడలు కడుతున్నారు తప్ప అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు.రాష్ట్రంలో డ్రాపవుట్ విద్యార్థులు 3 లక్షల 46 వేల వరకు విద్యకు దూరమయ్యారిని వాపోయారు.మెడికల్ సీట్లను ప్రభుత్వ కాలేజీలో సగానికి పైగా కార్పొరేట్ స్థాయిలో అమ్ముతున్నారని మండిపడ్డారు.తక్షణం జీఓ నెంబర్ 107,108లను రద్దు చేయాలని,అలాగే పిజి విద్యార్థులను విద్యకు దూరం చేసే జీఓ నెం:77ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో 3 నెలలు గడచి పోతున్నా ఇంతవరకు వారికి మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం 8,9,9 తేదీలలో జరిగే విద్య వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో పిడిఎస్‌యు నాయకులు నాని,మహర్షి నాయక్,మహేష్,ధనశేఖర్,దివ్యశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప ఉపాసన సంభంద క్షేత్రం కాణిపాకం ఆలయం

**-సంకటహర గణపతి వ్రతం సకల శుభదాయకం**

**-బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు**



కాణిపాకంలో ధార్మిక ప్రవచనాలు అందిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

కాణిపాకం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: భూమికి సమతలంగా కాకుండా నూతిలో విఘ్నేశ్వరుడు ఆవిర్భవించిన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి ఆలయం గొప్ప ఉపాసన సంభంద క్షేత్రమని శారదా జ్ఞానపుత్ర, ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. శనివారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవ స్థానం ఆస్థాన మండపంలో కాణిపాకం క్షేత్ర ప్రాశస్త్య ము, సంకటహర చతుర్థి వ్రత విశిష్టత గురించి భక్తులకు ధార్మిక ప్రవచనాలు అందించారు. నూతిలో స్వామివారు ఆవిర్భవిస్తూనే శరీర వైకల్యం కలిగిన వారిని అనుగ్రహించి వరప్రదాతగా విరాజిల్లుతున్నట్లు తెలిపారు. కలియుగంలో విఘ్నేశ్వరుని ఆరాధన చాలా ప్రశస్తమని, అన్ని విధాలా యోగదాయకమని శాస్త్రాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. అటువంటి విఘ్నేశ్వరుని మూర్తి యొక్క ఆరాధన ఈస్వయంభు క్షేత్రంలో చేయడం వల్ల ఇంటి దగ్గర చేయడం కన్నా కోటి రెట్లు ఫలితం వస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఉదయం స్వామివారికి జరిగే సహ స్రనామార్చన సేవలో పాల్గొనడం చాలా యోగ్యమైన విషయమని చాగంటి అన్నారు. క్షేత్రంలో బుధవారం నాడు స్వామికి జరిగే పూజ మరింత శోభస్కరంగా వుంటుందన్నారు. ప్రతి మనిషి జీవితంలో రాకూడదని కోరుకునేది ఆపద, సంకటమని తెలిపారు. చంద్రడి యొక్క అనుగ్రహం కలిగితే మనస్సు ప్రశాంతంగా వుంటుందని తెలిపారు. సంకట స్థితియందు మనిషి ఎంత తీవ్రమైన దు:ఖాన్ని, పరివేదాన్ని అనుభవిస్తాడో అంత సంతోషాన్ని, అంత సుఖాన్ని అనుభవించడానికి కారణమైన స్థితిని కృష్ణపక్షంలో చతుర్థి తిథినాడు చేసే వినాయక వ్రతం వల్ల కలుగుతుందని చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. అందునా ఇంటిలో చేసుకున్న దానికంటే కోటానుకోట్ల రెట్లు ఫలితం స్వయంభు క్షేత్రంలో కలుగుతుందన్నారు. కాణిపాకం క్షేత్రంలో వెలసిన వినాయకుని స్మరించుకోవడంతోనే వారి విఘ్నాలు, కష్టాలు, ఆపదలు తొలగి, కార్యసిద్ధి కలుగుతున్నట్లు తెలిపారు. కాబట్టే దేశ నలుమూలల నుండి ప్రతి రోజూ వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి సేవలో తరిస్తున్నారని తెలిపారు. అలాగే ఎంతో మంది భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి ఉప్పొంగి దినదిన ప్రవర్ధమానమవుతున్నాడని తెలిపారు. ఇందుకు ఉదాహరణే గతంలో తయారు చేసిన వెండి కవచాలని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి క్షేత్రంలో సంకటహర చతుర్థి వ్రతం చేసుకోగలగడం భక్తులు సకల సౌభాగ్యదాయకమన్నారు. అన్ని భూతాల్లో జలభూతం గొప్పదని, అటువంటి జలంలో స్వయం భువుగా ఉద్భవించిన స్వామివారిని దర్శించుకోవడం, సేవించడం కన్నా గొప్ప విషయమేముంటుందని చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు భారీగా తరలివచ్చిన భక్తులతో ఆస్థానం మండపం కిక్కిరిసింది. ఈసందర్భంగా చాగంటిని దేవస్థానం తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేసు, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి, ఏఈఓలు కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు రంగస్వామి, కోదండ పాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్సై శ్రీనివాస్‌లతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

**స్వామివారి సేవలో...**

కాణిపాకంలో ధార్మిక ప్రవచనాలు అందించడానికి విచ్చేసిన చాగంటి కోటేశ్వర రావు ముందుగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం చాగంటి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి, తీర్థ,

# ఖచ్చితమైన కక్ష్యలో ఆదిత్య ఎల్1

**- ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్**



ఆదిత్య ఎల్1 విజయం తర్వాత మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఆదిత్య ఎల్1 ఉపగ్రహం అంతరిక్షం లో తాము నిర్దేశించిన కక్ష్యలోకి విజయ వంతంగా ప్రవేశించిందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో గంటన్నరకు పైగా ఉండి రాకెట్ గమనాన్ని వీక్షించిన సోమనాథ్ విజయం తర్వాత ఉత్సాహంగా సహచర శాస్త్రవేత్తల ను కౌగిలించు కున్నారు. ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని దేశ ప్రజలందరూ వీక్షించినం దుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రయోగం విజయం సాధించడానికి కారకులైన శాస్త్రవేత్తలు, ఇస్రో టీమ్‌ను ఆయన అభినందించారు. కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీకి మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆదిత్య ఎల్1 తయారీ కోసం ఆయన అనుమతి ఇవ్వడం, ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది బ్రహ్మాండమైన ప్రయోగమని, ఒకవైపు చంద్రయాన్-3 ఘన విజయం తర్వాత 140 కోట్ల మంది భారతీయులు మరోసారి సంతోష పడుతున్నారన్నారు. దేశంలో మరెందరో యువ శాస్త్రవేత్తలు పుట్టుకు రావాలని భరతమాత కోరుకుంటోందన్నారు. శాటిలైట్ డైరెక్టర్ నిగర్‌షాజీ మాట్లాడుతూ తనకు యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో సహకరించిన శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు డైరెక్టర్ కున్హికృష్ణన్, ప్రస్తుత డైరెక్టర్ శంకరన్‌లకు ఎప్పుడూ కృతజ్ఞురాలై ఉంటానన్నారు. ఇటువంటి ఉపగ్రహాలను రూపొం దించడానికి మొదట శ్రీకారంచుట్టిన యుఆర్ రావును ఆమె గుర్తు చేసుకున్నారు. శాటిలైట్ డైరెక్టర్‌గా సహచర శాస్త్రవేత్తలు రేయింబవళ్లు శ్రమించారని కొనియాడారు.

మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు మాట్లాడుతూ అన్ని ఇస్రో సెంటర్లలో శాస్త్రవేత్తలు, ఉద్యోగులు సక్రమంగా పనిచేసిన కారణంగా ఇటువంటి విజయం దక్కిందని చెప్పారు. అన్ని దశలను సక్రమంగా అమర్చి సకాలంలో రాకెట్ ప్రయోగానికి సహకరించిన షార్ శాస్త్రవేత్తలు, అధికారులను ఆయన అభినందించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు పలువురు ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కి సిపాయి ఘన నివాళి



తిరుపతి టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పుష్పాం జలి ఘటించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్ర మణ్యం మాట్లాడుతూ జన సంక్షేమ రాజ్యం ఎలా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మొట్టమొదటి సారి రుచి చూపించారు. ఎన్నో పథకాలు చేపట్టి ప్రజా సంక్షేమాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లాడు. అలాగే అభివృద్ధి, సాగునీరు, రైతులకు ఉచిత విద్యుత్, సాగు నీటి ప్రాజెక్టులు కట్టించి రైతన్న లకు రామరాజ్యం తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

## ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు



తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: శనివారం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసైనికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరి ప్రసాద్ సేవా కార్యక్రమాల కోసం తనవంతుగా లక్ష రూ॥లు అందచేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్,నగర అధ్యక్షుడు రాజారెడ్డి,సీనియర్ నాయకుడు కృష్ణయ్య,జిల్లా కార్యదర్శి ఆనంద్‌ల ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి,పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే పేద విద్యార్థులకు పుస్తకాలు,గర్భిణీ స్త్రీలకు మందులు,వంట కుక్కర్లు పంపిణీ చేశారు.అలాగే పలు వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు దుస్తులు నిత్యవసర సరుకులను అందచేశారు.ఉదయం జనసేన పిఏసి కార్యాలయం నందు పవన్‌కళ్యాణ్ బ్యానర్‌కు పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో భాగంగా జనసైనికులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు.పెద్ద ఎత్తున నాయకులు,జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఇస్రో మాజీ చైర్మెన్



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీ శ్వరాలయంలో శనివారం ఇస్రో మాజీ చైర్మెన్ కిరణ్ కుమార్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.వారిని దక్షిణ గోపురం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేయిం చారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద శేష వస్త్రాల తో సత్కరించారు. వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఏర్పాట్లను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, పిఆర్ఓ నాగభూషణం నాయక్, విజయసారధి, సుదర్శనం రెడ్డి పర్యవేక్షించారు.

## శ్రీకాళహస్తిలో వైయస్ఆర్ వర్థంతి



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14వవర్ధంతిని శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో నిర్వహించారు. పట్టణ నడిబొడ్డులోని వైయస్ఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించారు. పూలాభిషేకం జరిపారు.నిరుపేదలకు అన్నదానం జరిపారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆయన చేపట్టిన ప్రతి పథకం అభివృద్ధికి బాట అన్నారు.అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ పథకాలు రూపకల్పన చేసారన్నారు. తండ్రిబాటలో నడుస్తూ అభివృద్ధి పథంలో ఆంధ్ర రాష్ట్రాన్ని నడిపిస్తూ ప్రజారంజకంగా ఆకట్టుకుంటు న్నారన్నారు.ఈ కార్యక్రమాలకు ప్రత్యేకాహ్వానితులుగా బియ్యపు ఆకాష్‌రెడ్డి హాజరయ్యారు. వైకాపా నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య,చిట్టివేలు జయబాబు, చల్లజయరామయ్య, పసల కృష్ణయ్య, యతిరాజులు సాధనమున స్వామి, బుల్లెట్ శ్యాం,చింతామణి పాండు, కొల్లూరు హరినాథ్‌నాయుడు, మొగరాల గణేష్,కంఠా ఉదయ్‌కుమార్, పుట్టం రాజు,ముదిరాజభాస్కర్, పసల కుమారస్వామి, గిరిధర్ గౌడ్, గోరా,ఫజల్, పులిరామచంద్రయ్య, కిరణ్, ఆవుల శివ, ధన, కళ్యాణ్, బాలిసెట్టి నరసింహులు, అస్లం, వేలూరు రమేష్ మునిరెడ్డి, బ్రహ్మయ్య, మహిళా నాయకురాలు ఇందిరా, రుష్యేంద్రమణి, షర్మిలా ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## 18న ముఖ్యమంత్రి చేతులు మీదుగా శ్రీనివాస సేతు ప్రారంభం : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఈ నెల 18వ తేది ముఖ్యమంత్రి చేతులు మీదుగా శ్రీనివాస సేతు మొత్తం ప్రాజెక్టు ప్రారంభించడం జరుగుతుందని కమిషనర్ హరిత తెలిపారు. శనివారం తిరుపతి ఆర్టిసి బస్టాండ్ సమీపం లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద శ్రీనివాస సేతు పై జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ శ్రీనివాస సేతు నిర్మాణ పనులు చివరి దశకు చేరుకుందని అన్నారు. గడ్డర్లపై స్లాబ్ వేసే పనులను పరిశీలించి తగు సూచనలు చేసారు. పెండింగ్ పనులను పూర్తి స్థాయిలో పనులను పరిశీలిస్తూ వేగవంతం చేయాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసారు. శ్రీనివాస సేతు ప్రారంభమైన తరువాత నగరంలో ప్రజలకు , భక్తులకు అనువైన రహదారి ఏర్పడుతుందని కమిషనర్ హరిత తెలిపారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏఈకాం ప్రతినిధి బాలాజీ ఉన్నారు.

## భక్తులకు మరింత రుచికరంగా అన్నప్రసాదాలు

**-నాణ్యమైన బియ్యం మిల్లర్లనుంచే కొనుగోలు**



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: ఇష్టదైవమ్ వెంకన్న దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తులకు తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవన లో వితరణ చేస్తున్న అన్నప్రసాదానికి నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే నేరుగా కొనుగోలు చేసేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. శ్రీవారి దర్శనానికి ప్రతిరోజూ తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. వారాంతంలో లక్షన్నర వరకు ఉంటున్నారు. భక్తులకు ఆకలి అనేది తెలియ కుండా ఎప్పటికప్పుడు రుచికరంగా నాణ్యమైన అన్నప్రసాదాలను టిటిడి అందిస్తోంది. రానున్న రోజుల్లో అన్నప్రసాదాలను మరింత రుచికరంగా భక్తులకు అందించేందుకు మిల్లర్లు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అన్నప్రసాదం భవనంలో రోజువారీ అవసరాలకు అనుగుణంగా 12 టన్నులపైగా బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించేలా ఏర్పాట్లు ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ఆహారపదార్థాలను దాతలైన రైతులనుంచి కొనుగోలుచేయడానికి సిద్దమైంది. బియ్యం నాణ్యతలేదని భక్తుల నుండి ఫిర్యాదులు రావడంతో ఇకపై నేరుగా రైస్‌మిల్లర్ల నుంచి టిటిడి బియ్యం కొనుగోలుచేయాలని నిర్ణయించింది.

## ఆ రోజులు గుర్తుకొచ్చాయి

**- ఎస్ఆర్ఆర్ కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కలయిక**



పాలసముద్రం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: పాతికేళ్ళ క్రితం పాఠశాలలో తాము చేసిన అల్లరి, ఆట పాటలు, చదువు సంధ్యలను పూర్వపు విద్యార్థులు గుర్తుకు తెచ్చుకొన్నారు. పాలసముద్రం మండలం ఎస్ఆర్ఆర్ కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1992-93విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదివిన పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా పాఠశాల స్థలదాత మునిరత్నంనాయుడు, మార్కొండనాయుడు, రామస్వామిరాజులు మాట్లాడుతూ ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పాతికేళ్ళ క్రితం చదివి ప్రస్తుతం వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల్లో ఉద్యోగాలు, పనులు చేసుకొంటున్న పూర్వపు విద్యార్థులందరు ఒకసారి కలుసుకోవడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన తమ ఉపాధ్యాయులను పూర్వపు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పావలూరు కండ్రిగ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గుడిపాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: చిత్తూరు-చెన్నై జాతీయ రహదారిలో నంగమంగళం సీయోనుమలై చర్చి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ చలపతి వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు నుండి చెన్నై వైపుకు వెళ్తున్న కంటైనర్ లారీ నంగమంగళం వద్ద సీయోనుమలై చర్చి వద్ద బొమ్మసముద్రం నుండి తమిళనాడు వైపుకు ద్విచక్ర వాహనంను వెనుకవైపు నుండి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న మొహియుద్దీన్(17) కంటైనర్ టైర్ల కింద ఇరుక్కొని అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతి చెందిన మొహియుద్దీన్ వేలూరు కస్బా ప్రాంతానికి చెందిన వాడని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ చలపతి తెలిపారు.

## భారత అమరవీరులకు ఢిల్లీలో నీరాజనవనం : గన్నా




పుంగనూరు,సెప్టెంబరు 2 ప్రభాతవార్త : దాస్యవి ముక్తి కోసం పోరాడుతూ,జాతి విమోచనలో అమరు లైన ఎందరో వీరుల ప్రాణత్యాగాలకు చిహ్నంగా ఢిల్లీలో నీరాజనం అర్పించే స్మృతివనం నిర్మాణం కోసం పుంగనూరు నియోజకవర్గం నుంచి మట్టిని సేకరించి పంపుతున్నట్లు నియోజకవర్గ పార్టీ బాధ్యుడు గన్నామదన్‌మోహన్ తెలిపారు.శనివారం పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిఎస్ రాజారెడ్డి, రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి భాస్కర్‌ల అధ్వర్యంలో పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో జరిగిన నాభూమి,నాదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంత వరకు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్,ఇతర ప్రభుత్వాలు దేశభక్తిపరుల చరిత్రను కావాలని కప్పిపుచ్చి దేశంలో అన్యమతస్తుల చరిత్రలను మనచే బలవంతంగా చదివించిందన్నారు. నేటికీ ఉన్నత పాఠశాలలు,కళాశాలలు, ఐఎఎస్ వంటి పరీక్షలలో కూడా దుర్మార్గపు ఖిల్జీలు,సుల్తానులు,బ్రిటీషర్ల పరిపాలనలపై ప్రశ్నలు వస్తుండడం దారుణమన్నారు. దేశం కోసం ఎందరో అమరవీరులు ప్రాణాలర్పించారని వారి త్యాగాలకు దేశం సదా రుణపడి ఉంటుందన్నారు.కార్యక్రమంలో పార్టీనాకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా మూర్తి డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి

**-వైకాపా విద్యార్థి విభాగంగ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఓబుల్‌రెడ్డి**



తిరుపతిరూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్‌రెడ్డి మానవతా మూర్తి అని ఎస్వీయు వైస్ చాన్స్‌లర్ ప్రొపెసర్ రాజారెడ్డి, వైకాపా విద్యార్థి విభాగంగ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండి ఓబుల్‌రెడ్డి అన్నారు. శనివారం ఎస్వీయులో వై.యస్.ఆర్ 14వ వర్ధంతిని వైకాపా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీయు వి.సి., డాక్టర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు అన్నారు. వైయస్సార్ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ద్వారా పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపారన్నారు. రిజిస్ట్రార్ హుస్సేన్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి మానవీయ విలువలతో కూడిన సుపరిపాలన అందించార న్నారు. పాలకమండలి సభ్యురాలు ప్రొపెసర్ భూమన సుగుణారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ గొప్ప ప్రజాదరణ కలిగిన నేత అని, అలాంటి గొప్ప నాయకుణ్ని కోల్పోవడం ఆంధ్రప్రదేశ్ చేసుకున్న దురదృష్ట కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సీకాం సురేంద్రనాథ్‌రెడ్డి, జ్యోతి, టీచింగ్ సిబ్బంది రాజు, మురళి, శివానందరెడ్డి, సుబ్రమణ్యం, చంద్ర, నవీన్, నాగరాజు, లోకేష్, జగదీష్, రాజేంద్ర, విద్యార్థి విభాగం నాయకులు మణి, ప్రశాంత్, ప్రదీప్, ఖేదర్, మధునాయక్, సుబ్బు, భార్గవ్, వెంకటేష్, భూపాల్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై దేవేరులతో శ్రీనివాసుడు



చంద్రగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీనివాసుడు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరిం టెండెంట్ నర్రా మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు ఆంజనేయాచార్యులు, సంతాన కృష్ణన్, అధ్యాపక డాక్టర్ లక్ష్మీ రాజేష్, పరిచారిక విష్ణు స్వామి, జమేదర్ కేశవులు రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వకుళమాతకు శ్రావణమాసం సారే సమర్పణ



తిరుపతి, సెప్టెంబర్ 2ప్రభాతవార్త: సాక్షాత్తు వేంకటేశ్వరస్వామికి తల్లి అయిన వకుళమాత అమ్మవారి చల్లని దీవెనలు రాష్ట్రప్రజలందరిపై కలగాలని, అమ్మ ఆశీస్సులు మెండుగా ఉండాలని వేడుకున్నట్లు బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాధరెడ్డి తెలిపారు. అమ్మవారిని వేడుకుంటే తగిన ఫలాన్ని ప్రసాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రావణమాసం పురస్కరించుకుని మూడవశనివారం ఉదయం బిజెపి నాయకులు, ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌స్వామితో కలసి పేరూరు బండపై వెలసిన వకుళమాతకు గుండాల గోపీనాధరెడ్డి పట్టువస్త్రాలు, పండ్లు, పసుపు, కుంకుమ,గాజులతో సారె తీసుకెళ్లి సమర్పించారు. గత సంవత్సరం కూడా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించినట్లు తెలిపారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇక్కడ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అక్కినపల్లి మునికృష్ణయాదవ్, నరేష్‌నాయుడు దంపతులు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, విజయకుమార్,రాజశేఖర్‌రెడ్డి, సాంబోలు హరినాథ్, చంద్రబాబు, తిరుపాచాలారి, వాసు, ధనంజయరెడ్డి, నరసింహారెడ్డి, జేజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశం నేతల డ్రామాలు ప్రజలు నమ్మరు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్

**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న పరిపాలనలో పలు సంక్షేమ కార్యక్రమాలు జరుగుతూ దేశంలోనే ప్రథమ స్థానంలో రాష్ట్రం వుందని, ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక తెలుగుదేశం నాయకులు ఆడుతున్న వింత డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేదని వైకాపా నాయకులు ఆరోపించారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంటి కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పి.రామచంద్రారెడ్డి, ఇతర వైకాపా నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి ధ్యేయంగా ముందడుగు వేస్తున్నారన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో టిడిపికి చెందిన సర్పంచ్ కోకా ప్రకాష్‌నాయుడు బిక్షగాడి వేషంతో సమావేశంలోకి వచ్చారన్నారు. సమావేశానికి ముందే వేషాధారణ వేసుకొని లోపలికి వచ్చి హంగామా చేశారని ఆరోపించారు. ఇలాంటి డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సోమశేఖర్, వైస్ ఎంపిపిలు శిరీష్‌రెడ్డి, జయకుమార్‌లు, సింగిల్‌విండో ఛైర్మన్ దత్తాత్రేయరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు అన్ను, సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపిఇసి ఉషారాణి, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్ తదితరులు మాట్లాడారు. అలాగే జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు శరత్‌చంద్రారెడ్డి, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.